# ప్రతిఫలం

- ముద్దంశెట్టి -

ఉదయం పదకొండు గంటలయ్యింది.

ఎండ చుర్రుమనిపిస్తోంది.

తారు రోడ్డు మిలమిలా మెరుస్తోంది.

అసిస్టెంట్ ఇంజనీరు శ్రీధర్ జీప్ డ్రైవ్ చేస్తున్నాడు. కొత్తగా డ్రయివింగ్ నేర్చుకున్న శ్రీధర్. రెండు రోజుల క్రితమే లైసెన్సు సంపాదించాడు.

శ్రీధర్ పక్కనే జీపు డ్రయివర్ రమణ కూచున్నాడు. తనకింకా డ్రయివింగు కొత్తే కాబట్టి. ఎందుకయినా మంచిదని రమణని తన ప్రక్కనే కూచోబెట్టుకున్నాడు. శ్రీధర్.

"ఇటువంటి రోడ్లమీద డ్రయివింగు హాయిగా వుంటుందోయ్ రమణా:" ఉత్సాహంగా అన్నాడు. శ్రీధర్.

"నిజమే సార్: రోడ్లు బావుంటాయి కదా: పైగా. రద్దీ వుండదు. అందుకే సాఫీగా సాగిపోతుంది జీపు. అన్నట్టు ఇక్కడ టర్నింగు ఉందిసార్. జాగ్రత్త!" హెచ్చరించాడు. రమణ.

"గమనిస్తూనే. ఫరవాలేదు!" నిబ్బరంగా అన్నాడు శ్రీధర్.



అప్పటికే టర్నింగు వచ్చేసింది. జీపు స్పీడ్ తగ్గించాడు శ్రీధర్. టర్నింగ్ తిప్పుతూ ఎదురుగా వస్తున్న ఎడ్లబండిని గమనించి. జాగ్రత్త పడ్డాడు. అయితేనేం— ఎడ్లు అదిరి పోవడం వల్ల కంగారుపడిన శ్రీధర్ సడెన్ బ్రేకులు వేశాడు.

జీపు కీచుమంటూ ఆగింది. కాని ఓ ఎద్దుకి చిన్న దెబ్బ తగిలి. బెదిరిపోయింది.

జీపులోంచి చప్పున దిగాడు శ్రీ ధ ర్. అతడి ఫాలభాగం చిరుచెమటతో తడిసి పోయింది. రుమాలుతీసి ఒత్తుకున్నాడు. అతని

గుండెలు, వేగంగా కొట్టుకోసాగాయి. రమణ కూడా దిగాడు జీపులోంచి.

ఎడ్ల బండి మీదున్న ముగ్గురు వ్యక్తులూ కంగారుగా దిగారు. అందులో ఒకడు ఎద్దుకి తగిలిన దెబ్బని గమనించాడు. వాళ్ళ ముగ్గురి కళ్ళల్లోనూ కోపం కొట్టొచ్చినట్టు కని పిస్తోంది. కానీ దుస్తుల్లోవున్న రమణని చూడ గానే. అతనే డ్రయివింగు చేస్తున్నారను-కున్నారు.

"వొళ్ళు తెలీకండా. కళ్ళు కనిపించనట్టు. జీపుబండి చేతిలో వుందికదాని. నీ ఇష్టమొచ్చి నట్టు నడిపేయడమేనా. యేటి నాయాలా?" అంటూ రమణ షర్టు కాలరు పట్టుకున్నాడో వ్యక్తి. మరో యువకుడు మరేమీ ఆలోచించ కుండా ఓ లెంపకాయ కొట్టేశాడు కూడాను.

శ్రీధర్ చేతలుడిగిన వాడిలా, నిశ్చేష్టుడై చూస్తూ వుండిపోయడు. జీపు నడుపుతున్నది రమణ కాదని?, తనేనని, తప్పు తనదేనని చెప్పేయాలనుకున్నాడు. కాని, తన అంతస్తు అడ్డొచ్చి, చెప్పలేకపోయాడు.

రమణ, బిత్తర చూపులు చూస్తూ, బుగ్గ తడుముకున్నాడు. జీపు నడుపుతున్నది తాను కాదని, తన యజమానని, అతడూ చెప్పలేక మౌనంగా వుండిపోయాడు. ఓ విధమైన బల హీనత అతణ్ని ఆవరించిందా క్షణంలో.

అదో విచిత్రమైన పరిస్థితి.

శ్రీధర్ తేరుకుని. వాళ్ళమధ్యకుపోయి అడ్డుకున్నాడు. "తొందర పడకండి. ఏదో పొరపాటు జరిగిపోయింది. పొరపాటన్నది ఎవరికయినా సహజం కదండీ! అనవసరంగా చెయ్యి చేసుకోవడం బావుండదు. దగ్గరి టర్నింగు కదా. కంట్రోల్ చేసుకోలేక పోయాడు. వాణ్ని క్షమించండి. ఎద్దుకి చిన్న దెబ్బతగిలినట్టుంది. దగ్గర్లో ఏదైనా పశువుల ఆసుపత్రి వుంటే. తీసుకెళ్ళి చికిత్స చేయిం చండి. ఈ ఇరవై రూపాయలుంచండి." అంటూ పర్సులోంచి రెపరెపలాడుతోన్న ఇరవై రూపాయల నోటు తీసి. వాళ్ళల్లో ఒక తనికి అందించాడు.

ఆ ముగ్గురూ కాస్తంత శాంతించారు. ఆ ఇరవై రూపాయలనోటుని జేబులో పెట్టుకున్నా డతను.

"అయ్యగారు సెప్తున్నారుగాబట్టి. వదిలే స్తున్నాం. కాస్త వొళ్ళు దగ్గరెట్టుకుని జీపు నడుపుతూ వుండు. అట్టే మిడిసి పడిపోక.... రమణవేపు చూస్తూ అని, శ్రీధర్ కేసి తిరి గాడా వ్యక్తి. "మీ డ్రయివర్ కి కాస్తంత గడ్డి పెట్టండి సార్!" అనేసి బండికేసి నడిచా డతను. మిగిలిన ఇద్దరూ అతణ్ని అనుసరించి ఎడ్లబండెక్కి- సాగిపోయారు ముందుకి.

శ్రీధర్ గుండెదడ. అప్పటిగ్గాని తగ్గింది

**ఇన్ స్టాల్ మెంట్స్**

ఏమండి! మీ వాచ్ ఎప్పుడూ ఆగిపోతూంటుందే? అడిగాడు ప్రకాష్

ఏంలేదు వాయిదాల పద్ధతిమీద కొన్నాలే! చెప్పాడు కుమార్.

-ఎం. సూర్యప్రకాశరావు
(రామరాజులంక)

కాదు. కాని. వాళ్ళ మాటలు అతని గుండెలో బాకుల్లా గుచ్చుకున్నాయ్. ఒకవేళ తనే జీపు. నడిపిస్తున్నాడన్న నిజం తెలిస్తే, వాళ్ళు తనని ఎలాంటి భాషలో చీవాట్లుపెట్టి వుండేవారో. ఊహించుకోగలిగాడు. అలా వూహించుకునే సరికి అతని శరీరం అపాదమస్తకం ముచ్చె మటలు పోసింది. "రమణా! నువ్వే జీపు నడుపు...." అంటూ స్టీరింగ్ ముందు నుంచి తప్పుకున్నాడు పక్కకి.

రమణ ఏమీ మాట్లాడకుండా స్టీరింగ్ ముందు కూచుని, జీపు స్టార్ట్ చేశాడు.

శ్రీధర్ చెవుల్లో, ఆ రైతులన్న మాటలు ఇంకా గింగురు పెడుతూనే ఉన్నాయ్. అతని మనసు చిందరవందరయ్యింది. తన మర్యాద కాపాడ్డం కోసం, మౌనం వహించిన రమణ విశాలహృదయాన్ని లోలోన అభినందించాడు. క్షమాపణ చెప్పుకోవడం తన కర్తవ్యమను కున్నాడు.

"రమణా! జరిగిన దానికి నేనెంతో బాధ పడుతున్నానోయ్. తప్పు చేసింది నేనయితే. తిట్లు తిన్నది నువ్వు. ఆ టైంలో జీపు నేనే నడుపుతున్నానని చెప్పగలిగే ధైర్యం. నిజా యితీ నాకు లేక పోయాయి. నా అంతస్తు అడ్డొచ్చింది. అందుకు సిగ్గు పడుతున్నాను. నన్ను క్షమించవోయ్. ఎలా నీకు కృతజ్ఞత చెప్పుకోవాలో అర్ధంకావడంలేదు-" అన్నాడు శ్రీధర్.

రమణ ఏం చెప్పగలడు? తన యజమాని తనని క్షమించమని అర్థించాడు. అంతకంటే తనకి కావల్సిందేమిటి? ఆయన అదీ అనక పోయినా. తాను చెయ్యగలిగిందేమీ లేదు. మనసులో తృప్తిచెందాడు రమణ. "జరిగిం దేదో జరిగిందిలెండిసార్. దానికేముంది.." అనేశాడు ఏదో అనాలి గనుక.

జీపు శ్రీధర్ ఇంటిముందాగింది. శ్రీధర్ దిగాడు.

"మళ్ళీ రెండుగంటల ప్రాంతంలో రావోయ్ ఆఫీసుకి వెళ్దాం" అన్నాడు-

"అలాగే సార్!" జీపు స్టార్ట్ చేశాడు రమణ.

"రమణా...."

"ఏమిటిసార్ ....?"

"ఇంటికే వెళ్తున్నావుకదా. మీ పిల్లలకి స్వీట్లుకొని పట్టుకెళ్ళు" అంటూ పది రూపా యల నోటు పర్సునుంచి తీసి అందివ్వ బోయాడు శ్రీధర్.

"అబ్బే! ఎందుకులెండిసార్...." తీసుకో లేదు రమణ. ఎప్పుడూలేంది. ఆరోజు ఎందుకిస్తున్నాడో ఊహించగలిగాడు.

"అలా అనొద్దు రమణా! తీసుకో! నువ్వు తీసుకోకపోతే. నాకు మరీ బాధగావుంటుంది" అంటూ రమణ షర్టు జేబులో పెట్టాడానోటు శ్రీధర్.

రమణ మౌనంగా శ్రీధర్ కేసి చూశాడు. ఆయన బదులు తాను దెబ్బలు తిన్నందుకు, ఆయన గౌరవాన్ని కాపాడినందుకు, ఇది ప్రతిఫలంగామోసు— అనుకున్నాడు మనసులో.

మౌనంగా జీపుని ముందుకు పోనిచ్చాడు రమణ.

శ్రీధర్ ఓ నిట్టూర్పు విడుస్తూ. యింట్లోకి వెళ్ళిపోయాడు. ❋

